సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
గురువారం 22, ఆగస్టు 2024 పేజీలు : 4




## వారివి వెర్రి కూతలు..
# మావి అభివృద్ధి బాటలు..

- రైతు రుణమాఫీ సహా.. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం
- టీఎస్ పీఎస్సీ ని ప్రక్షాళన చేశాం
- జాబ్ కేలెండర్ తో నిరుద్యోగులకు అండగా నిలుస్తాం
- రైట్ ఛాయిస్- శీనన్న ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి
- గతంలో మాదిరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచన
- మంత్రి పొంగులేటి సేవాభావం అభినందనీయం: ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం రూరల్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రధాన ప్రతిపక్షం, దానికి తోడైన మరో విపక్షం వెర్రి కూతలు కూస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. బుధవారం రైట్ ఛాయిస్ ఆధ్వర్యంలో రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న ఉచిత కోచింగ్ క్యాంపును ఖమ్మం ఎంపీ మిగతా2 లో..



# 50 బిల్డింగ్స్ కూల్చిన హైడ్రా

- 'హైడ్రా' పని తనంతో నగరానికి పూర్వ వైభవం
- మరింత అందంగా మారనున్న మహా నగరం
- కొనసాగుతున్న కూల్చివేతలు
- రాష్ట్ర వ్యాప్తంగా ఈ చట్టం వర్తింప చేయాలి

వివరాలు 2 లో...

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్:** హైడ్రా ప్రస్తుతం హాట్ టాపిక్, రాష్ట్రమంతా ఒకటే చర్చ.నగరాల నుంచి జిల్లాలకు ఈ చట్టం విస్తరిస్తే జరిగేది ఏంటి.? భూబకాసురుల్లో ఆందోళన,ప్రభుత్వ భూముల ఆక్రమణదారుల పై రేవంత్ సర్కార్ ఫోకస్. హైడ్రా అంటే 'హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ' 2024 జులైలో ప్రత్యేక స్వతంత్ర వ్యవస్థగా ప్రభుత్వం దీన్ని ఏర్పాటు చేసింది. కమీషనర్ గా ఐ.పీ.ఎస్.అధికారి ఆవుల వెంకట రంగనాథ్ ను నియమించారు. జీ.హెచ్.ఎం.సీ పరిధి సుమారు 650 చ.కి.మీ. జీ.హెచ్.ఎం.సీ.తో పాటు హైదరాబాద్ శివార్లలోని మున్సిపాలిటీలు, గ్రామాలనూ హైడ్రా పర్యవేక్షిస్తుంది. హైదరాబాద్‌లోని చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లో ఆక్రమణలను అడ్డుకోవడమే హైడ్రా ప్రధాన విధి. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న హైదరాబాద్ పరిధిలో ఇది పనిచేస్తుంది. హైదరాబాద్ పరిధి విస్తృతమవుతోంది. శివార్లలో ఏడు మున్సిపల్ కార్పొరేషన్లతోపాటు 19 మున్సిపాలిటీలు దాదాపు ఆరున్నరేళ్ల క్రితం ఏర్పాటయ్యాయి. జనావాసాలు పెరుగుతున్న కొద్దీ చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలూ పెరిగిపోతున్నాయి. హైదరాబాద్ పరిధిలో 40 ఏళ్ల కిందటితో పోల్చితే చాలా వరకు చెరువులు ఆక్రమణకు గురైనట్లు 'నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ' డేటా తెలియజేస్తోంది. కొన్ని చెరువుల్లో పది శాతం నుంచి 90 శాతం వరకు ఆక్రమణలు ఉన్నట్లు తేలింది. హైదరాబాద్ నగరంలో చెరువులన్నీ కబ్జాలకు గురయ్యాయి. వర్షాలు వస్తే వరదనీరు పారే దారి లేదు. ఈ నేపథ్యంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలను కాపాడాలనే ఉద్దేశంతోనే రేవంత్ సర్కార్ గత అసెంబ్లీ సమావేశాల్లో హైడ్రా చట్టానికి ఆమోదం తెలిపింది. ఇదో స్వతంత్ర వ్యవస్థ.






# మహిళలను కోటీశ్వరులు చేయడమే ఇందిరా మహిళా శక్తి

లక్ష్యం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- 165 మహిళా సంఘాలకు 20.67 కోట్ల బ్యాంక్ లింకెజ్ యూనిట్ల పంపిణీ
- అభివృద్ధి లో ఆదర్శవంతంగా మంథని తీర్చిదిద్దుతాం
- 13.95 కోట్లతో 7 ప్యాకేజీలలో అభివృద్ధి పనులు
- మంథనిలోనే అభివృద్ధి పనుల శంకుస్థాపన, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి

4లో..

మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపొందించిందని, మహిళలు వ్యాపారాలలో రాణించి గొప్పగా ఎదగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథనిలోనే అభివృద్ధి పనుల శంకుస్థాపన, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 24 లక్షల 50 వేల రూపాయలతో మంథని పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు కొనుగోలు చేసిన 3 స్వచ్ఛ ఆటో లను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లిరాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులి మాట్లాడుతూ, అభివృద్ధిలో మంథని పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

• పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్




2లో..

# విద్యార్థులకు జ్ఞానాన్ని అందించేది ఉపాధ్యాయులే..

## విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** విద్యార్థులకు కావలసిన జ్ఞానాన్ని అందించవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను తయారుచేసి వారికి మంచి భవిష్యత్తును అందించడంలో ఉపాధ్యాయులకు కీలక పాత్ర పోషిస్తారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాలో ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో నిర్వహించనున్న శిక్షణా తరగతులను ప్రారంభిస్తూ...ముందుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

# 50 బిల్డింగ్స్ కూల్చిన హైడ్రా..

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై ఎవరి ఒత్తిళ్లు లేకుండా, ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరిస్తూ కబ్జాలను తొలగించాలనేదే ముఖ్య ఉద్దేశ్యంగా స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ ఏజెన్సీ కు నిఖార్సైన,నిజాయితీ గల ఐ.పీ.ఎస్. అధికారిగా పేరున్న ఆవుల వెంకట రంగనాథ్ ను నియమించి పూర్తి స్వేచ్ఛ తో పాటు విశేషాధికారాలు అందించారు. అందుకు కమీషనర్ రంగనాథ్ హైడ్రాకు దాదాపు 3500 మంది సిబ్బంది అవసరమని, ఎస్పీ, డీఎస్పీ, ఇన్స్పెక్టర్, ఎస్.ఐ స్థాయి అధికారులతో పాటు వివిధ స్థాయి సిబ్బంది కావాల్సి ఉంటుందని,72 టీములు ఏర్పాటు తో పాటు హైడ్రాకు ప్రత్యేకంగా ఓ స్టేషన్ ఉండాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. దీనిపై త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. అధికారిక ఉత్తర్వులు అందిన వెంటనే హైడ్రా తన పని తనం మొదలు పెట్టింది. హైదరాబాద్ చుట్టుపక్కల చెరువులు, ప్రభుత్వ స్థలాల్లోని ఆక్రమణలను సిబ్బంది తొలగిస్తున్నారు. ఎవరెవరు ప్రభుత్వ భూములను ఖబ్జా చేసుకున్నారు, అక్రమ కట్టడాలను టార్గెట్ గా హైడ్రా దూసుకు పోతుంది. కూల్చివేతల సమయం లో ఏ ప్రజా నాయకుడున్నా, చట్టం మారదని తమ పని తాము చేసుకుంటూ వెళు_న్నామని కమీషనర్ రంఘనాథ్ స్పష్టం చేశారు. జీ.హెచ్.ఎం.సీ. పరిధిలో చెరువులు, కుంటలు అన్నీ కలిపి 400కు పైగా ఉన్నాయి. నగరంలోని చెరువుల సంరక్షణను హైడ్రా ప్రధానంగా తీసుకుంటోంది. చాలా చెరువులు 60 శాతం, కొన్ని 80 శాతం ఆక్రమణలకు గురయ్యాయి. జీ.హెచ్.ఎం.సీ, దాని చుట్టూ ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, 33 గ్రామ పంచాయతీల వరకు హైడ్రా పవర్




ఫుల్‌గా ఉంటుంది. భారీ హోర్డింగులు, ఫ్లెక్సీల నియంత్రణ, తాగు నీటి పైపులైన్లు, విద్యుత్తు సరఫరా లైన్లు, డ్రైనేజీలు, వరద నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణలోనూ ఈ విభాగం సేవలందిస్తుంది. బఫర్ జోన్, ఎఫ్.టీ.ఎల్. పరిధిలో నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితికి తీసుకొస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇప్పటికే హెచ్చరించారు. పైగా ప్రభుత్వం స్థలాలు కబ్జాకు గురైనట్లు ఎవరి దృష్టికి వచ్చినా వెంటనే తమ నంబర్ల కు కాల్ చేయాలని జనాలను చైతన్య పరుస్తున్నారు. కాగా హైడ్రా పని తీరుపై జిల్లాలకు కూడ ఈ చట్టం వర్తింప చేయాలనే డిమాండ్ మొదలయ్యింది. అధికారం అడ్డం పెట్టుకుని జిల్లా కేంద్రాల తో పాటు మున్సిపల్ కేంద్రాల్లో కూడ ఎంతో మంది నాయకులు ప్రభుత్వ భూముల ఖబ్జాలు చేసుకున్నారు. చిన్న,చిన్న పట్టణాలు కూడ ఈ ఖబ్జాలకు మినహాయింపుగా లేదు,పెద్ద పెద్ద కాలువలు ఖబ్జాల కారణంగా చిన్న చిన్న మోరీలుగా మిగిలి పోయి వర్షపు నీరు, వెళ్ళే దారి లేక, వీధుల్లో, రోడ్ల పైకి ఇండ్ల ల్లో కి చొచ్చుకు పోతున్న ఘటనలు చిన్న చిన్న పట్టణాల్లో కూడ చూస్తున్నాం. అక్రమ ఖబ్జాలను ఆపేందుకు హైడ్రా ను నగరానికే పరిమితం చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఈ చట్టం వర్తింప చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విద్యార్థులకు జ్ఞానాన్ని అందించేది ఉపాధ్యాయులే

(మొదటి పేజీ తరువాయి)

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన సామర్థ్యాలు అందించడంలో విశేష కృషి చేశారని , ప్రస్తుతం పదోన్నతి ద్వారా ఉన్నత పాఠశాలకు వెళ్లడం వల్ల అక్కడ పరిస్థితులు, పిల్లలు, బోధన విధానాలు, పరీక్ష విధానాలు వేరుగా ఉంటాయి కాబట్టి ఈ శిక్షణ ఎంత ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలుపరచడం ద్వారా మంచి భవిష్యత్తు తరాలని తయారు చేయాలని, కేవలం ఈ శిక్షణలోనే కాకుండా సీనియర్ ఉపాధ్యాయుల నుండి నిరంతరం విషయాలను తెలుసుకొని నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీవెం వెంకటేశ్వర చారి మాట్లాడుతూ జిల్లాలో 680 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పదోన్నతి పండగ మొదటి విడతలో 130 మంది ఇంగ్లీష్ ఫిజిక్స్ మరియు సోషల్ సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు శిక్షణ అందిస్తున్నామని , దీనిని సద్వినియోగం చేసుకొని సందేహాలు అన్నిటిని నివృత్తి చేసుకొని, పాఠశాలలో నాణ్యమైన బోధన అందించాలని నూతన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమానికి శిక్షణా సమన్వయకర్తగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగ రాజశేఖర్ వ్యవహరించగా, జిల్లాలో పై సబ్జెక్టులలో పదోన్నతి పొందిన 130 మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు 15 మంది డిఆర్పీలు పాల్గొన్నారు.

# వారివి వెర్రి కూతలు.. మావి అభివృద్ధి బాటలు..




(మొదటి పేజీ తరువాయి)

రామ సహాయం రఘురాం రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వందలాదిగా హాజరైన నిరుద్యోగ అభ్యర్థులను, పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలు మార్పు కోరుకుని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యానికి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేసుకోమని తెలిపారు. మేం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. 45 రోజుల్లోనే టీఎస్ పీఎస్సీని ప్రక్షాళన చేశామని, పేపర్ లీకేజీలు లేకుండా నిరుద్యోగుల నమ్మకాన్ని పొందామని అన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని రూ.31వేల కోట్లతో అమలు చేస్తున్నామని తెలిపారు.

**నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉంది..**

ఈ ప్రభుత్వానికి పేదలు, నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పోటీ పరీక్షలను రద్దు చేయించి నిరుద్యోగులను రెచ్చగొట్టాలని బీఆర్ఎస్ వారు, వారి తొత్తు పార్టీ చూస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తుందని అన్నారు.

**జిల్లాలో త్వరలోనే స్కిల్ డెవలప్మెంట్ బ్రాంచ్ ఏర్పాటు చేయిస్తా...**

నిరుద్యోగుల భవితవ్యానికి భరోసా కల్పించేలా హైదరాబాద్ లో ప్రతిష్ఠాత్మకంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ను ప్రారంభించుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు మరో వంద మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతారని అన్నారు. త్వరలోనే జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ బ్రాంచ్ ను ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.

**నిరుద్యోగులను తీర్చిదిద్దడంలో మెండెం కిరణ్ మేటి..**

2016 నుంచి రైట్ చాయిస్ అధినేత మెండెం కిరణ్ తనకు తెలుసని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గతంలో నిరుద్యోగుల కోసం పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్ను పెట్టగా.. కిరణ్ పర్యవేక్షణలో 300 మందికి ఉద్యోగాలు వచ్చేలా తీర్చిదిద్దారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం తిరిగి గ్రూప్ పరీక్షలు, ఎస్సై, కానిస్టేబుల్ పోటీ పరీక్షల కోసం ఉచితంగా శిక్షణ నిర్వహించబోతుండడం ఆనందంగా ఉందని తెలిపారు. అందరూ కష్టపడి చదివి, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని, ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

**మంత్రి పొంగులేటి సేవాభావం గ్రేట్..: ఎంపీ రఘురాం రెడ్డి**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతుంటారని, అందరి బాగోగులు తెలుసుకుంటూ ప్రజా సేవ చేస్తారని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. రాజకీయాల్లో ఇలాంటి వ్యక్తి ఉండడం అరుదని కొనియాడారు. తన విజయంలో ఆయన పాత్ర కీలకమని గుర్తు చేశారు. ఓ ఎంపీగా జిల్లాలోని నిరుద్యోగుల బాగుకు తప్పకుండా సహకారం అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, తుళ్లూరి బ్రహ్మయ్య, ప్రొఫెసర్ చింతా గణేష్, జ్యోతి రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, భద్రకాళి, హారికా నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## హెడ్ కానిస్టేబుల్ గా బండి వెంకటేశ్వర్లకు పదోన్నతి..





**ఖమ్మం/ వైరా ఆగస్టు 21 (అక్షరంన్యూస్):** వైరా అడిషనల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బండి వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగోన్నతి పొందారు. ఈ సందర్భంగా వైరా ఏసిపి యం.ఏ రెహమాన్ బండి వెంకటేశ్వర్లుని ఘనంగా సన్మానించి వారి ఉత్తమ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైరా కార్యాలయ సిబ్బంది. ఎన్. అప్పారావు, ఎస్ కె. బాబు జాన్,సిహెచ్. నాగేశ్వరరావు,కె. శ్రీనివాసరావు, బి. బాల్య, ఎస్ కె.నాగూల్ మీరా ,శంకర్ బి.నాగేశ్వరరావు, కె.రామకృష్ణ, పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డిని కలిసిన కట్ల రంగారావు..



**ఖమ్మం/ వైరా ఆగస్టు 21 (అక్షరంన్యూస్):** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల రంగారావు కలిశారు. బుధవారం వైరాకు వచ్చిన ఎంపీని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు ముచ్చటించారు. కట్ల రంగారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా వైరాలో పార్టీ బలోపేతం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. అన్ని వర్గాల నాయకులతో సఖ్యతగా ఉంటూ ప్రజల మన్ననలను పొందారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వైరాకు వచ్చిన రఘురాం రెడ్డికి తన సమస్యలను విన్నవించారు. ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కట్ల రంగారావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నాగరాజు, వెంపటి రంగారావు తదితరులు ఉన్నారు.

# 4000 పాత ఫోన్లతో సైబర్ నేరాలు చేసే ముఠాను అరెస్టు చేసిన పోలీసులు









**జ్యోతి నగర్ ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** సైబర్ నేరాల్లో వినియోగించేందుకు పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో రామగుండం పోలీసులు అరెస్ట్ చేశారు. బీహార్ కు చెందిన షమీం ఇఫ్తికార్ అబ్దుల్ సలాం ఈ ముఠాను అరెస్టు చేసి వారి వద్దకు వచ్చి గోనెసంచుల్లో ఉన్న 4వేల ఫోన్ లో స్వాధీనం చేసుకున్నారు. పని చేయని సుమారు 4000 మొబైల్ ఫోన్లు, మూడు బైకులను స్వాధీనం.

## పేదింటి యువతికి పుస్తె మట్టలు బియ్యం వితరణ

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ –21(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామానికి చెందిన పిట్ల చంద్రం కూతురి వివాహానికి ఉందని వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం వ గూడెం గ్రామం కు చెందిన చిట్టినేని వెంకటేశ్వరరావు మాధవి దంపతులకు తెలియజేయడం తో వధువు కు పుస్తెలు సారీ తో పాటు 25 కిలోల బియ్యం వారు పంపివ్వడంతో వాటిని బిజెపి ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణుల తో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందచేసారు. ఈ సందర్భంగా బాధ నరేష్ మాట్లాడుతూ చిట్టినేని వెంకటేశ్వరరావు మాధవి దంపతులకు పిట్ల చంద్రం కుటుంబ సభ్యుల తరఫున చీకోడ్ గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గున్నాల రమేష్ గౌడ్ చీకోడ్ బూత్ అధ్యక్షులు ఎల్లం గూడెం గ్రామ సర్పంచ్ చిట్నేని శ్రీనివాసరావు అస సురేష్ ప్రభాకర్ చంద్రం మల్లయ్య పాల్గొన్నారు.



## కరాటే ఛాంపియన్‌షిప్‌లో సన్ షైన్ పాఠశాలకు 36 మెడల్స్

**మద్నూర్ / ఆగస్టు 21 ( అక్షరం న్యూస్ – కామారెడ్డి ):**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ కేంద్రంలోని సన్ షైన్ పాఠశాల విద్యార్థులు హైదరాబాద్ లోని కరాటే ఛాంపియన్ షిప్ –2024 లో విజయ ప్రభంజనం మోగించారు. హైదరాబాద్ లో నిర్వహించిన కరాటే ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ – 17 మంది విద్యార్థులు, సిల్వర్ 08 మంది విద్యార్థులు, బ్రౌన్ – 11 మంది విద్యార్థులు మెడల్ సాధించడం పట్ల పాఠశాల కరెస్పాండెంట్ మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సన్ షైన్ పాఠశాల నుండి ఏకంగా 36 మోడల్ సాధించడం విశేషం. అదే పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థి అరబ్ 2 గోల్డ్ మెడల్ సాధించడం విశేషం. బాన్సువాడ కేంద్రంలోని సన్ షైన్ ఇంటరనేషనల్ పాఠశాల విద్యార్థులు చదువు తో పాటు క్రీడా రంగాలలో అభిరుచి కల్పించి విద్యార్థులకు భావి తరాల క్రీడా కారులుగా తీర్చిదిద్దటం జరుగుతుంది. విద్యార్థులు కూడా ప్రతి రోజు సాయంత్రం పాఠశాల ఆవరణలో కరాటే మాస్టర్ వద్ద క్రమ శిక్షణతో కరాటే నైపుణ్యాన్ని వారు అస్వదించడం జరుగుతుంది. ఈ కాలంలో చదువు మరియు క్రీడా పోటీల మూలంగా విద్యార్థులల్లో పోటీతత్వ లక్షణాలు, గెలవాలనే తపన వారిలో స్వయం కృషి తో ఏర్పడటం జరుగుతుంది. సన్ షైన్ ఇంటరనేషనల్ విద్యార్థులు 36 మెడల్స్ సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క నైపుణ్యాన్ని అభినందించడం జరిగింది.



# రామగుండం నగరాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం...

**- ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

**- 29 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి**



**జ్యోతి నగర్ ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం నగరాన్ని మోడల్ సిటీ గా తీర్చిదిద్దడానికి కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని ఐ టి , పరిశ్రమల శాఖా మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు . టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 29. 5 కోట్లతో లక్ష్మీ నగర్ , కళ్యాణ్ నగర్ , మేదరి బస్తీ , ఉల్లి గడ్డల బజార్ తదితర ప్రాంతాల్లో రోడ్లు , భూ గర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ , వీధి దీపాలు ఏర్పాటు చేసే అభివృద్ధి పనులకు బుధవారం గోదావరి ఖని కళ్యాణ్ నగర చౌరస్తాలో ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధి , కనీస వసతుల కల్పన , నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా స్థానిక ఎం ఎల్ ఎ . ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ప్రణాళికా బద్దంగా కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్య వ్యాపార కూడలి లక్ష్మీ నగర్ వ్యాపారస్థులకు భద్రత , భరోసా కల్పించడంలో సహకరిస్తున్నామని అన్నారు.. ఇంజనీర్లు, కా%శీ%ట్రాక్టర్లు అభివృద్ధి పనులను ఆషామాషీగా తీసుకోకుండా ప్రజలకు , వ్యాపారులకు ఇబ్బంది కలగని రీతిలో నిర్వహించాలని అన్నారు. గజిబిజీ గా ఉన్న విద్యుత్ తీగలను క్రమబద్దీకరి%శీ%చాలని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా స్మార్ట్ పార్కింగ్ వ్యవస్థ లక్ష్మీ నగర్ లో ఏర్పాటు చేయాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడంలో భాగంగా సింగపూర్ కు చెందిన ఒక ప్రవేటు సంస్థ సహకారంతో స్థానికంగా రూరల్ టెక్నాలజీ సెంటర్ నెలకొల్పనున్నామని వెల్లడించారు . రామగుండంలోని పాత 63 మెగా వాట్ల పవర్ ప్లాంట్ స్థానంలో కొత్తగా 800 మెగా వాట్ల సామర్ధ్యంతో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని అన్నారు. రామగుండం నగరానికి కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా మంజూరు చేయించేందుకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ కృషి చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ స్థానిక ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ ప్రభుత్వ పెద్దలతో ప్రేమతో పోరాడి అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేయించుకుంటున్నారని అన్నారు. రామగుండం అభివృద్ధి బాట పట్టిందని త్వరలో నగర ముఖచిత్రం మారిపోనుందని అన్నారు. చేపట్టిన పనులు అధికారులు వేగంగా పూర్తి చేస్తే తాము మరిన్ని నిధులు తీసుకువస్తామని అన్నారు.

రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు లక్ష్మీ నగర్ అభివృద్ధికి పోరాటం చేశామని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు చేపడతామని హామీ ఇచ్చామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు పనులు ప్రారంభిస్తున్నామని అన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 100 కోట్లు మంజూరు కాగా సుమారు 36 కోట్లు నాలుగు డివిజన్ లలో విస్తరించి ఉన్న ముఖ్య వ్యాపార కూడలి లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ , మేదరి బస్తీ , ఉల్లి గడ్డల బజార్ అభివృద్దికే ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.



రామగుండం నగర అభివృద్ధికి ఎల్ల వేళలా సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాను స్మార్ట్ జిల్లా గా తీర్చి దిద్దడానికి మంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. రామగుండం నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చే క్రమంలో రూ 2.5 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు , 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ , రూ 100 కోట్లతో సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ , క్రీడా మైదానాలు , శ్మశాన వాటికల అభివృద్ధి తదితర పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని అన్నారు. అంతర్గా%శీ% , పాల కుర్తిలలో ప్రతిపాదించిన అన్ని పనులు పూర్తి చేసి రామగుండం నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మినిమమ్ వేజ్ బోర్డు ఛైర్మన్ జనక్ ప్రసాద్ , పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ , కార్పొరేటర్లు బాల రాజ్ కుమార్ , గణముక్కుల మహాలక్ష్మి తిరుపతి , పొన్నం విద్యా లక్ష్మణ్ , దుబాసీ లలితా మల్లేష్ , ధరణి స్వరూప జలపతి, మహంకాళి స్వామి, బొంతల రాజేష్ , అడ్డాల స్వరూపా రామస్వామి , ముస్తఫా , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , సలీం , పెద్దేల్లి ప్రకాష్ , నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , ఇ ఇ రామన్ , డి ఇ ఇ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే ఇందిరా మహిళా శక్తి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 13 కోట్ల 95 లక్షల రూపాయలతో 7 ప్యాకేజీలలో మంథని పట్టణంలోని ప్రతి వార్డుకు సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు కల్పించేలా శంకుస్థాపన చేసుకున్నామని, ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.

మంథని పట్టణంలో నూతన పురపాలక భవనం, సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం మొదలగు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు దిశగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు గృహావసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వంటి పలు పథకాలను అమలు చేశామని తెలిపారు.

మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపొందించిందని, వచ్చే 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల బ్యాంకు రుణాలు అందజేసి మహిళలచే వివిధ వ్యాపార వాణిజ్య యూనిట్ల స్థాపనకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

గతంలో తమ ప్రభుత్వ హయాంలో పావుల వడ్డీ పథకాన్ని ప్రారంభించి స్వ శక్తి మహిళా సంఘాల సభ్యులను లక్షాదికారులను చేశామని మంత్రి గుర్తు చేశారు. మహిళలచే 12 రకాల వాణిజ్య వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు



గుర్తించామని, మార్కెట్ లో డిమాండ్ ప్రకారం వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

మంథని ప్రాంతంలో 40 లక్షల వ్యయంతో 25 మహిళా సంఘాలచే మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేశామని అన్నారు.

ప్రస్తుతం 165 మహిళా సంఘాలకు 20 కోట్ల 67 లక్షల బ్యాంక్ లింకేజీ రుణం పంపిణీ చేస్తున్నామని, వీటినీ మహిళలు వినియోగించుకుని వ్యాపార రంగంలో ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు విషయంలో స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి సూచించారు. ఒక సంవత్సర కాలంలో క్వాలిటేటివ్ చేంజ్ రావాలని, స్వశక్తి మహిళా సంఘాల రుణాలు సద్వినియోగం అయ్యే విధంగా ప్రణాళికబద్ధంగా పనిచేయాలని మంత్రి సూచించారు.

లిఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూలి గత పది సంవత్సరాల కాలంగా అభివృద్ధి పనులు చేపట్టకపోవడం వల్ల మంథని వెనుకబడిందని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాలకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు వ్యాపార రంగంలో ఎదగాలని ఎంపీ కోరారు. మంథని పట్టణంలో నేడు ప్రారంభించిన 3 స్వచ్ఛ ఆటోలను వినియోగిస్తూ పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడే విధంగా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.